నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 బుధవారం 26 ఏప్రిల్ 2023



## పత్తి ఉత్పత్తి కేంద్రాలను పోలీసు,వ్యవసాయ శాఖ తనిఖీలు

మహబూబ్ నగర్ : జిల్లాలోని నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు మరియు నకిలీ విత్తనాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు గాను జిల్లా ఎస్పీ కె నరసింహ ఉత్తర్వుల మేరకు, అడిషనల్ ఎస్పీ రాములు ఆధ్వర్యంలో పోలీసు వ్యవసాయ శాఖల సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం 5 టీములుగ ఏర్పడి భూతూర్ మండల పరిధి నందు గల 5 పత్తి ఉత్పత్తి కేంద్రాలైన వసంత సీడ్స్, సాయి తేజ సీడ్స్, ఆధ్యా సీడ్స్, సుదీవ్య సీడ్స్ ,మావాసా సీడ్స్ నందుగల ఎనిమిది రకాల రిజిస్టర్లు అనగా స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ రిజిస్టర్, ప్రేమిసెస్ అఫ్ లైసెన్స్ రిజిస్టర్, ప్యాకింగ్ లేబల్స్, బల్క్ స్టాక్ రిజిస్టర్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, డెలివరీ చలనస్ మరియు ప్రాసెసింగ్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ టీంలలో పాల్గొన్న వారు అడ్లషనల్ ఎస్ పి శ్రీ రాములు, రజిత రెడ్డి, సీఐ భూతూర్, రవికుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్, నలుగురు ఏడిఐలు, నలుగురు ఏవోలు, ఐదు మంది సబ్ ఇన్స్పెక్టర్లు పదిమంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య యత్నం

నవతెలంగాణ మిడ్జిల్

ఆత్మహత్యకు పాల్పడే వ్యక్తిని పోలీసులు కాపాడి మానవత్వం చాటుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కల్వకుర్తి పట్టణానికి చెందిన ఓంకార్ మెడికల్ షాప్ ఓనర్ సత్యమును మిడ్జిల్ మండలంలోని రాణి పేట చెరువులో దుంకోడంతో మిడ్జిల్ పోలీసులు మల్లేష్ ,విష్ణు, కాపాడి మానవత్వం చాటుకున్నారు. పోలీసులు ఎప్పుడు కఠినంగానే ఉంటారని అనుకుంటారే తప్ప ఆపద వచ్చినప్పుడు ధైర్యం చేసి ముందుండి బాధితులను కాపాడడానికి ఎంతో ప్రయత్నం చేస్తారనేది రాణి పేట సంఘటన నిదర్శనం అవుతుంది. సత్యం కల్వకుర్తి పట్టణంలో మెడికల్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నవాడు అప్పులు భారం ఎక్కువ కావడంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకోవడంతో తెలిపారు బాధితుని చెరువులో నుండి కాపాడి 108 వానలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కోటి ఉద్యోగాల మాటేదీ ?

- దొంగే దొంగన్నట్లు
- లీకేజీకి కారకులే మార్చ్‌లతో ప్రజల ముందుకు
- రాజకీయ ఎత్తుగడలతో ప్రజల దృష్టి మారుస్తున్న నాయకులు
- ఒక్క ఉద్యోగం ఇవ్వని కేంద్రం
- నిరుద్యోగ మార్చ్‌తో హడావుడి



**మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బీజేపీ నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ చూస్తోంటే నవ్వోస్తోంది.దొంగనే దొంగ అన్నట్లుగా ఉంది వారి విధానాలు.ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం 8 ఏండ్ల కాలంలో నోటిఫికేషన్ల మాటే ఎత్తలేదు. పదవ తరగతి లీకేజీలో ప్రధాన పాత్ర ఉందని అభియోగం మోపబడి ఎంబర్ వన్ ముద్దాయిగా ఉన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మిలియన్ మార్చ్ చేయడం విడ్డూరంగా ఉంది. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజల దృష్టి మరల్చడానికే బీజేపీ వారు హడావుడి చేస్తున్నారని పలు పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు విమర్శస్తున్నారు.**

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోబీజేపీ తలపెట్టిన నిరుద్యోగ మార్చ్ హస్యాస్పదంగా ఉంది. కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికారు. ఎనిమిదేండ్ల కాలంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. రైల్వే, విమానయానం, బ్యాంకింగ్ వంటి అనేక రంగాలలో ఉద్యోగాలు వేలల్లో ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయడానికి బీజేపీ ఏనాడు కృషి చేయలేదు. కేంద్రంలో ఉద్యోగాలు ఇవ్వని బిజేపికి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయిని కోల్పోయింది.నోటిఫికేషన్లు ఇచ్చి ఖాళీలను భర్తీ చేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తోంది. లీకేజీలతో తెలంగాణ ప్రభుత్వాన్ని బదలాం చేయాలని చూస్తోంది. తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరం చేసి ప్రజలనుండి దూరం చేయాలని చూస్తోంది. కేంద్రం ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రయివేటు పరం చేసి రిజర్వేషన్లకు ఉద్యోగ అవకాశాలకు తిలోదకాలు వదలినారు.

**బీజేపీకి మిలియన్‌మార్చ్‌కు అర్హత లేదు.**

కేంద్రంలో అధికారంలో ఉండి ఉద్యోగాలు ఇవ్వని బీజేపీకి తెలంగాణలో నిరుద్యోగుల గురించి మాట్లాడే అర్హత లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు.ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం పట్ల నిరుద్యోగులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ముందు కేంద్రం ఖాళీల భర్తీ కోసం ప్రకటన చేస్తే... నమ్మకం కుదురుతోంది. ఇప్పటికైనా రాజకీయాలు మాని ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని పలు పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**ఎన్నికల కోసమే హడావుడి**

జిల్లాలో పట్టుసాధించడానికి బిజేపి ఏదో ఒక కార్యక్రమం తీసుకుంటుంది. ముఖ్యంగా ప్రజల దృష్టిని మళ్లించడానికే పాలమూరులో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. బీజేపీతో పాటు ఇతర బీఆర్ఎస్,బీఎస్పీ, కాంగ్రెస్, తెలంగాణ జనసేనలు ప్రజల వద్దకు వెళ్తున్నారు. టీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం చేస్తూ... సామాన్య కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్ హాత్‌సే హాత్ జోడో,బీఎస్పీ గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండ గడుతున్నారు.ఇక కమ్యూనిస్టులు మాత్రం ప్రజా సమస్యలే ఎజెండాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తూ..ప్రజల మధ్యనే ఉంటున్నారు.

## ఆడుతూ పాడుతు పిల్లలకు చదువు నేర్పాలి

మిడ్జిల : అంగన్వాడి సెంటర్‌కు వచ్చే పిల్లలకు ఆడుతూ పాడుతూ చదువు నేర్పితే చిన్నపిల్లలకు చదువు అర్థమవుతుందని అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి అన్నారు. మంగళవారం మండలంలోని వెలుగోముల ,రాణి పేట, వాడియాలు గ్రామాలలో ఐదు సంవత్సరాలు నిండిన అంగన్వాడి విద్యార్థులకు విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మై మీద, మంజుల అంగన్వాడీ ఆయలు విద్యార్థుల తల్లిదండ్రులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలివ్వాలి

మిడ్జిల్ : వీవోఏలు చేస్తున్న సమ్మె న్యాయమైనదని వారికి కనీస వేతనం 26వేల రూపాయలు ప్రభుత్వము ఇవ్వాలని వీఏవోల సంఘం మండల అధ్యక్షురాలు సరిత అన్నారు. మండల కేంద్రాల్లో ఎంపీడీవో కార్యాలయం డిమాండ్ల కోసం తొమ్మిదవ రోజు కార్యక్రమంలో భాగంగా కండ్లకు నల్లగుడ్డలో కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వము కల్లుండి వివో ఎల సమస్యలు పట్టించుకోని గుడ్డి ప్రభుత్వమని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలి పారు. ఐకెపి ఉద్యోగులుగా గుర్తించి, గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వివో ఏల వ్యక్తిగత కాదాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు మహిళా సంఘాలు ఒత్తిడి ఎక్కువగా ఉన్నందువలన ఎస్హెచ్జీలకు విఎల్ఆర్ అభ్యాసం డబ్బులు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దేవమని, రాణి, గీత, వనిజ, సఖియా, అంజమ్మ, రూపా, స్వాతి, వెంకటమ్మ, చెన్నయ్య, వెంకటయ్య వికలాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 1600 వందల కే పడాలు

మిడ్జిల్ : మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో రైతుల కోసం 1600 వందల రూపాయలకే పడాలు అందుబాటులో ఉన్నాయని పిఎసిహెచ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సీఈవో బాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. వర్షాలు పడుతున్నందు వల్ల రైతులు తడిసిపోకుండా పడాలు తక్కువ ధరకే చెల్లిస్తున్నామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## అణగారిన వర్గాలపై అక్రమ దాడులు కేసులు ఖండించాలి

వనపర్తి రూరల్ : అణగారిన వర్గాలపై అక్రమ దాడులు కేసులు ఖండించాలని, వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ అధ్యక్షతన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అణగారిన వర్గాలపై అక్రమ దాడులు కేసులు చేస్తున్నారని తెలిపారు. 1985 తర్వాత బీసీలకు ఏ ఒక్క పార్టీ సీటు ఇవ్వకపోగా వారిని అనగా తొక్కుతున్నారని ఎన్టీ రామారావు 12 సీట్ల గాను ఎనిమిది సీట్లు బీసీలకు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పుడున్న 14 సీట్లలో కనీసం ఎనిమిది సీట్లును కేటాయించాలని ఎస్సీలకు రెండు సీట్లు రిజర్వుగా ఉన్నాయన్నారు. ఎస్టీకి ఒకటి మైనార్టీలకు ఒకటి, మిగితా ఏడు బీసీలకు కేటాయించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ కుమార్ యాదవ్, స్వచ్ఛ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోల్లి ఆడం రాజు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు చేన్న రాములు, బంజారా సంగం అధ్యక్షుడు శివ నాయక్, కళాకారులు రాజారాం ప్రకాష్, జనజ్వాల, అఖిలపక్ష నాయకులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, రమేష్ యాదవ్ టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా,షఫీ, అడ్వకేట్ ఆంజనేయులు, ఉదయ్, ఉపద్యాయ సంఘాల నేతలు విజయ్,కురుమన్న తేనీటిరవి, స్వర్ణకార సంఘం నాయకులు పరమేశ్వర చారి, మరియు సంఘాల నాయకులు గోపాలకృష్ణ రమేష్,నాయక్, సంఘం నాయకులు పుట్టపాక బాలు, మహేంద్ర సంగం నాయకులు, శాలివాహన సంఘం నాయకులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

మహమ్మదాబాద్ : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు పార్టీ జండా ఆవిష్కరణ చేశారు.ఉమ్మడి గండిడ్ మండలం నుండి ప్రజాప్రతినిధులు ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటీసిలు, కార్యకర్తలు పరిగి లొ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన టిఆర్ఎస్ ప్లీనరీకి వారి సమావేశానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, సర్పంచులు పెరికిటి వెంకట్రాం రెడ్డి, రఘు యాదవ్, కిరణ్ కుమార్ రెడ్డి, రమేష్ నాయక్, శ్రీనివాసులు, తదితరులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో జడ్చర్ల నియోజకవర్గం శాసన సభ్యులు డా. చర్లాకోల లక్ష్మారెడ్డి రాజాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వల్య నాయక్, ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, జడ్పీటీసీ మోహన నాయక్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు బచ్చిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ యువనేత అభిమన్యు రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నర్సింలు, కో ఆప్షన్ నెంబర్ అల్తాఫ్, యువత అధ్యక్షులు వెంకటేష్, ఉప సర్పంచ్ అల్లే శ్రీను టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : ఐటీ శాఖ మంత్రి కే తారక రామారావు ఆదేశాల మేరకు మంగళవారం అన్ని గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించాలని ఆదేశాలనుసారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. బాలానగర్ మండల పరిధిలోని పెద్దయి పల్లి చౌరస్తా బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై బిఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల గ్రామ సర్పంచ్ ఇప్పనూరు శంకర్ జి సిసి చైర్మన్ వాళ్లే నాయక్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు మండల ఉపాధ్యక్షులు వెంకట చారి, చెన్నారెడ్డి. గోపాల్ రెడ్డి. నాగిరెడ్డి పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుమూర్తి గౌడ్ బి ఆర్ఎస్ జండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు డైరెక్టర్ కొండ లక్ష్మయ్య, నాయన పల్లి సర్పంచ్ చెన్నారెడ్డి నాయకులు ఉప సర్పంచ్ విజయసింహారెడ్డి, శ్రీనివాసులు, బేస్త యాదయ్య, వాసు నారాయణరెడ్డి ,వల్లూరు అంజలయ్య ,బాల్ రెడ్డి ,రామయ్య, పెంటయ్య ,బాలయ్య ,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మిడ్జిల్ : మిడ్జిల్ మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మరియు గ్రామ అధ్యక్షులు ఆధ్వర్యంలో మంగళవారం బి ఆర్ ఎస్ జెడాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీపీ సుదర్శన్ జెడ్పీటీసీ శశిరేఖాబాలు మిడ్జిల్ మండల పార్టీ అధ్యక్షుడు పాండు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మిడ్జిల్ సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి మిడ్జిల్ సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు జంగిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు

## ఇంటి పరిశుభ్రత తోనే మలేరియా దూరం

నవ తెలంగాణ- మిడ్జిల్

ఇంటి పారిశుభ్రతతోనే మలేరియా, డెంగు వ్యాధులు రావని ఇంటి చుట్టుపక్కల మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని డాక్టర్ మణి ప్రియ తెలిపారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దోమల నివారణ కొరకు వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని తెలిపారు. ఇంటి ముందర పనికిరాని పాత్రలు, టైర్లు, పగిలిపోయిన బకెట్లు, తొట్లు, ఇంటి పరిసరాలు లేకుండా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో సూపర్వైజర్ మరియమ్మ, హెల్త్ అసిస్టెంట్లు జంగయ్య,

## శ్రీ శివగంగ కళ్యాణ వీధి నాటకం ప్రారంభం

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలోని సోమ వారం రాత్రి గాదిర్యాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ శివగంగ కళ్యాణం వీధి నాటకము సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి, ఎంపిటిసి కోట్ల రాములమ్మ లు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వీధి నాట కాలు చాలా ఆడేవారు సినిమాలు, ఫోన్లు వచ్చిన తర్వాత వీధి నాటకం పూర్తిగా అంతరించిపోయింది.మన గ్రామంలో గాని చుట్టుపక్కల గ్రామాలలో వీధి నాటకాలు ఆడడం ద్వారా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. ఆడే వారికి మానసిక ధైర్యాన్ని పెంచుతుంది. చూసేవారి కూడా మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ రామకృష్ణ, మాచరం రాఘవేందర్ రెడ్డి, కోట్ల రాములు, లక్ష్మి కాంత్ రెడ్డి,హనుమంత్ గౌడ్,నీరటి అంజిలయ్య, కృష్ణాజి, గండిటిచంద్రయ్య, అనంతయ్యకృష్ణయ్య, కనకయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసం నిర్మించిన సచివాలయాన్ని కూల్చి వేస్తాం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ప్రజల ధనాన్ని పెట్టుబడి పెట్టి ఓవైసీ కుటుంబం ముస్లింల ఓటు కోసం నిర్మించిన సచివాలయాన్ని బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చి వేస్తామని పార్లమెంటు సభ్యులు బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మహబూబ్నగర్ పట్టణంలో నిర్వహించిన నిరుద్యోగం మార్చ్ సభలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీసీ లీకుకు కేసిఆర్ కుటుంబం కేటీఆర్ఏ కారణమని వారు ఆరోపించారు. 30 లక్షల నిరుద్యోగుల జీవితాలతో కెసిఆర్ కుటుంబం చెలగాటం మారుతుందని వారు అన్నారు. నల్ల పోచమ్మ గుడి నీ కూల్చి ముస్లింల ఓటు బ్యాంకు కోసమే సచివాలయాన్ని నిర్మించారని ఇది దీని బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్ చేస్తామన్నారు 10శాతం లేని ముస్లింల కోసం నాలుగు శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారని వారు ప్రశ్నించారు. టీఎస్పీస్ లీకుపై సిటింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని కేటీఆర్ మంత్రి పదవి నుంచి భర్తల చేయాలని పత్తి నిరుద్యోగికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల భవిష్యత్తు కోసం బిజెపి పార్టీ ఎప్పుడు పోరాడుతుందని తెలిపారు. పాలమూరు నడిగడ్డపై గడియారం సాక్షిగా కేసీఆర్ పాలన పతనం అయిందని అది ఒక బీజేపీకే సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతి హిందూ నిరుద్యోగి ఈ నాలుగు నెలల పాటు బిజెపి అభివృద్ధి కోసం పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సభలో మాజీ మంత్రి డీకే అరుణ మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన బిజెపి నాయకులు ప్రసంగించారు.

## ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం

మిడ్జిల్ : గత రెండు రోజుల క్రితం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై అవినీతి ఆరోపణలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ కార్యదర్శి సాయిలు మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు గౌస్, మున్ననూర్ సర్పంచ్ జంగయ్య రైతు సంఘం మండల నాయకులు మల్లికార్జున రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, సత్యం గౌడ్ ,జాంగిర్ ,ఉస్మాన్, హరి గౌడు, బాలస్వామి, బీరయ్య, పర్వతాలు, రమేష్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు పసుల శివ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి పోస్టర్ విడుదల

నవ తెలంగాణ- జడ్చర్ల

హమాలీలా హక్కుల సాధన కోసం చలో లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడి చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్యయ్య పిలుపునిచ్చారు. మంగళవారం జడ్చర్ల పట్టణంలో చలో కమిషనర్ కార్యాలయ ముట్టడి పోస్టర్ ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి 50 కిలోలకు మించిన బరువును నిషేధించాలి పని గంటలు పని భద్రత గుర్తింపు కార్డులు కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ ఉంటే చట్టబద్ధహక్కులు కల్పించాలని, ఐకెపి హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలన్నారు. ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలి ప్రభుత్వ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీలకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జోగు కృష్ణయ్యభాస్కర్ కృష్ణయ్య, ఆంజనేయులు, చిరంజీవి, పెంటయ్య, వెంకటయ్య, తిరుపతయ్య శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత దృక్పథంతో వైద్య సేవలు అందించాలి : మంత్రి



మహబూబ్ నగర్ : ప్రజల డబ్బుతో చదువు కుంటున్న వైద్య విద్యార్థులు ప్రజల రుణం తీర్చుకునే విధంగా పనిచేయాలని, ముఖ్యంగా పేద ప్రజలు ఎక్కువగా ఉండే గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిం చాలని ,మానవసేవే మాధవసేవగా పనిచేస్తే వారి వైద్య వృత్తికి సార్ధకత లభిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల లో సుమారు 3 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. రెండు కోట్ల 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కళాశాల ప్రహరీ ని ప్రారం భించారు. స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాన్ని ,రెండు బస్సులను సైతం ప్రారంబి.ంచారు. ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో సి పి ఆర్ పై ఏర్పాటుచేసిన కేంద్రంలో సిపిఆర్ పని తీరును అడిగి తెలుసుకున్నారు. అంతేకాక మంత్రి స్వయంగా సీపీఆర్‌ను నిర్వహించారు.ఈ సంద ర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంవచ్చిన తర్వాత ఏర్పాటైన మొదటి వైద్య కళాశాల మహబూబ్ నగర్ అని అన్నారు. ఎన్నో కష్టాలకు ఓర్చి మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటుచేసి అంచలంచెలుగా కళాశాలను అభివృద్ధి చేశామని, కళాశాల ఏర్పాటైన 3 సంవత్సరాల్లోనే పీజీ సీట్లు సైతం వచ్చాయని తెలిపారు. ఉస్మానియా, గాంధీ మెడికల్ కళాశాల తర్వాత స్థానంలో నాణ్యత విషయంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఉంటుందని ఆయన తెలిపారు.మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్, మాజీ డైరెక్టర్ పుట్ట శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ రామ్ కిషన్,వైద్య కళాశాల ప్రిన్సిపల్ నవ కళ్యాణి, డాక్టర్ జీవన్, మెడికల్ కళాశాల డాక్టర్లు కిరణ్, నావల్ కిషోర్, రాధారాణి, తదితరులు ఉన్నారు

మహబూబ్ నగర్ :విద్యార్థుల వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, అలాంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉండకుండా వారికి ఉద్యోగాలు కల్పించడమే తమ ధ్యేయమని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయంలో పిజికే టెక్నాలజీ సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో ఇదివరకే మూడుసార్లు జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిం దన్నారు. ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో 4500 మందికి ఉద్యోగాలు ఇపించామని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఓఎస్డి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,అండర్ పోస్ట్ గ్యాడ్జెట్ ప్రిన్సిపల్ ఎన్. కృష్ణ ప్రకాష్, ప్రిన్సిపల్ సుజాత, ఈసీ మెంబర్ గోపాల్ గౌడ్, పి జి కే టెక్నాలజీ నుండి రజనీకాంత్, రమేష్, డాక్టర్ రామ్మోహన్, అర్జున్ పాల్గొన్నారు

# రైతుల భూములకు పట్టాలివ్వాలి

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



అంకిళ్ల గ్రామ పేద రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు కోరారు. మంగళవారం రైతులతో కలిసి మహబూబ్ నగర్ ఆర్ డి ఓ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకిల గ్రామంలోని దళితులు గిరిజనులు బీసీలకు సర్వేనెంబర్394అ లో 58 ఎకరాల 7 గుంటల భూమికి38ఎ టేనేంట్ ఉందని అధికారులు రైతులకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు ఈ భూమిలో ఎస్సీ మాల కులస్తులకు వడ్డెర కులస్తులకు20 ఎకరాలు గిరిజనులకు నాలుగెకరాల భూమి ఇస్తామని భూ యజమానులు అంగీకరిం చారని అన్నారు. 38 ఏ ప్రకారం భూ యజమానులకు రైతులుకొత్త డబ్బును కూడా చెల్లించడం జరిగిందన్నారు గతంలో కొనుగోలు చేసినట్లు సాదా బైనామ కాగితాలు రైతుల దగ్గర ఉన్నాయని అన్నారు అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్న కూడా తమ సమస్య పరిష్కరించలేదని అన్నారు కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ జిల్లా అధ్యక్షులు జగన్ ,ఉపాధ్యక్షులు పాండు హను మంతు శివనిల, సాయిబాబా, బాలరాజు, బాలప్ప, పద్మమ్మ, వెంకటయ్య, గోవిందు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అమలు చేయడం మనవాదులకు ఇష్టం లేదు

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో మన్వాదులకు ఇష్టం లేదని దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం మహబూ బ్నగర్లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా సెమి నార్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మా నాయకు. కులవివక్ష వ్యతిరేక పోరాటసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ మాట్లాడారు. దేశంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం దేశంలో పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్వీరియం చేసే విధంగా పూనుకున్నాయని మను ధర్మ శాస్త్రం ప్రకారం భారతదేశ పాలన కొనసా గించాలనె ఆలోచనలోఈ ప్రభుత్వం ఉందన్నారు. నేటి పరిస్థితులలో పూలె అంబేద్కర్ గురించి మాట్లాడితేప్రజాస్వామ్యం గురించి లౌకిక తత్వం గురించి మాట్లాడితే దాడులు హత్యలు అత్యా చారాలు చేస్తున్నారని అన్నారు. ఈ సెమినార్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రాధన కార్యదర్శి కడియాల మెహన్ అధ్యక్షులు జగన్, గిరిజన సంఘం నాయకులు దీప్లానాయక్ కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు అదివిష్ణు, అవజ్ జిల్లా కన్వీనర్ కయ్యుం నాయకులు భగవంతు, పాండు, నాగరాజు, లక్ష్మీదేవి శివానీ రాజు ,శంకర్ అండాలు పాల్గొన్నారు.

# అంతా ఇష్టారాజ్యం

- ఎస్ఎంసి తీర్మానం లేకుండానే కూల్చివేత
- ఎస్ఎంసి తీర్మానం లేకుండానే చెట్లు నరికివేత

నవతెలంగాణ- మహమ్మదాబాద్

ఎస్ఎంసి తీర్మానం లేకుండానే చెట్లు నరికివేత, పాత పాఠశాల భవనం కుల్చివేత,హెడ్మాస్టర్, సర్పంచ్ కుమ్మకు మండల పరిధిలోని జుల్లపల్లిలో..ప్రాథమిక పాఠశాలలో ఉన్న విలువైన చెట్లను, పాత పాఠశాల భవనాన్ని ఎస్ఎంసి తీర్మానం లేకుండానే చెట్లున్నరకి ,పాఠశాల భవనాన్ని ఎస్ఎంసి తీర్మానం లేకుండానే కూలగొట్టారు.పాఠశాల హెడ్మాస్టర్,సర్పంచ్ అంతా మా ఇష్టంగా అన్నట్లుగా వ్యవహరించారు. దీనిపై గ్రామంలో తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. పాఠశాలకు "మన ఊరు మనబడి"కింద ఇంజనీరింగ్ అధికారులు కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఇదే అదునుగా తీసుకున్న ఇరువురు హెడ్మాస్టర్, సర్పంచ్‌లు ఎస్ఎంసి అనుమతి లేకుండానే చెట్లు నరికి, పాఠశాల భవనాన్ని కూల్చివేశారు. వచ్చిన డబ్బులను ఎంతో కొంత పాఠశాల అకౌంట్లో జమ చేశారు. మిగతా దాని స్వాహా చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాఠశాల భవనం కూలగొట్టగా వచ్చిన ఇనుప సీకులు, పాత ఇనుప సామాను కింద అమ్మేశారు. రాయి తీసుకెళ్లి గ్రామ పంచాయతీలో భవనానికి వాడుతున్నట్లు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి చందు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.





**ఏప్రిల్ 11 రోజున తీర్మానం చేశాం**

ఎస్ఎంసి తీర్మానం ఏప్రిల్ 11 రోజున తీర్మానం చేశాం. చెట్లు అమ్మితే వచ్చిన డబ్బులు స్కూల్ అకౌంట్లో జమ చేశాం. ఇనుప సీకు, రాయి అమ్మిన డబ్బులు స్కూల్ డిస్మెంటల్ బిల్లు వచ్చిన తర్వాత ఇస్తామని సర్పంచ్ చెప్పారు. సర్పంచ్ ఇచ్చిన వెంటనే ఇనుప సీకు,రాయి కి వచ్చిన డబ్బులు స్కూల్ అకౌంట్లోజమ చేస్తాం తెలిపారు.

- హెడ్మాస్టర్ ఇందిరా

**ఎస్ఎంసి తీర్మానం చేసుకొనే చేయాలి.**

స్కూలుకు సంబంధించినవి ఏం చేయాలన్న ఎస్ఎంసి తీర్మానం చేసుకొనే చేయాలి.పాఠశాలకు "మన ఊరు మనబడి"కింద ఇంజనీరింగ్ అధికారులు కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.

ఎంఈఓ వెంకటయ్య



## వరి ధాన్యం కొనుగోలు చేయండి

నవ తెలంగాణ- వనపర్తి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సర్ప్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలో సెర్ప్ కార్యకలాపాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. శ్రీనిధి ఏర్పాటు చేయడంలో చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా రుణాలకు బ్యాంకు లింకేజీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రుణాలు రికవరీ జరిగేలా చూడాలన్నారు. డిసెంబర్ లోపు టార్గెట్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలానికి ఒక మహిళ గ్రూప్ యాక్టివిటీ ఉండేలా చూడాలన్నారు. అనేక అంశాలపై కలెక్టర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డి. ఆర్‌డిఏ. కృష్ణయ్య యల్‌డియం. అమూల్ పవార్, రేణుక,ఏ. పి. యం. లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్లమా కోర్సులో దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : హైదరాబాద్ నందుగల దుర్గాబాయి దేశ్ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణ సంస్థలు డిప్లమా కోర్సులో ప్రవేశం కోసం అనాథ అయినటువంటి నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2023 24 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసి తల్లిదండ్రుల కోల్పోయిన బాలికలు తల్లి కానీ తండ్రి కానీ కోల్పోయిన బాలికలు నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులో ప్రవేశాలను కల్పిస్తుందని వారు తెలిపారు. మే 10వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకో వాలన్నారు.10 వ తారీకు లోగా దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఎంపికైన బాలికలకు ఉచిత విద్య వసతి సౌకర్యం కల్పించబడిన ఆయన తెలిపారు.

# దేశం తిరోగమనం వైపా.. పురోగమనం వైపా..? : మంత్రి

-బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి ప్రతినిధుల సమావేశం





నవతెలంగాణ- వనపర్తి

2024 పార్లమెంటు ఎన్నికలు ఈ దేశ భవిష్యత్ కు పరీక్ష లాంటివని, దేశం తిరోగమనం వైపు వెళ్లాలా ? ఆధునిక ప్రపంచంతో పోటీ పడి పురోగమనం వైపు వెళ్లాలా అన్నది మన ముందున్న ప్రశ్న అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి లక్ష్మీప్రసన్న గార్డెన్ లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశంలో పార్టీ జెండాను ఎగురవేసి, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, ప్రతినిధులను ఉద్దేశించి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. 9 ఏళ్లలో జరిగిన తెలంగాణ అభివృద్ధి ఇతర రాష్ట్రాల్లో లేదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కేసీఆర్ ఇతర రాష్ట్రాల ముందు పెట్టారన్నారు. తెలంగాణలో మూడోసారి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. తెలంగాణలో ఆత్మలేని పార్టీలు ఇక్కడ ప్రతిపక్షాలుగా ఉన్నాయని ఘాటుగా విమర్శించారు. మహారాష్ట్రలో కేసీఆర్ ఔరంగాబాద్ పర్యటన భారీగా విజయవంతమయ్యిందన్నారు. అక్కడ స్థానిక ఎన్నికలలో విజయం బీఆర్ఎస్ పార్టీదేనని మంత్రి జోష్యం చెప్పారు. రాష్ట్రానికి వచ్చిన అమిత్ షా ఆ రిజర్వేషన్ తీసేస్తాం, ఇది చేస్తాం, అది చేస్తామని ప్రగల్భాలు పలికారున్నారు. మహారాష్ట్రలో కేసీఆర్ మాట్లాడుతూ ఎన్నికలలో బీఆర్ఎస్ ను గెలిపిస్తే ఐదేళ్లలో ఇంటింటికి తాగునీరిస్తాం అని చెప్పారు. కేసీఆర్ అభివృద్ధి గురించి మాట్లాడితే .. బీజేపీ నేతలు జైళ్లు, కేసులు, నిర్బంధాల గురించి మాట్లాడతారన్నారు. రాజకీయాల్లో అవకాశం ఇస్తే ఏంచేస్తారో మాట్లాడకుండా ఆరోపణలు, అబద్దాలతో నిందలు వేస్తున్నారన్నారు. ఇచ్చిన అవకాశంతో చేసిన అభివృద్ధిని ముందుపెట్టి ప్రజల ఆశీస్సులు కోరదామన్నారు. గతంలో దశాబ్దాల పాటు పాలించిన వారు ప్రజల జీవితాలలో మార్పు కోసం చేసిన కృషి ఎంత ? ఈ 9 ఏళ్లలో వచ్చిన మార్పు ఎంత ? ప్రజలలో చర్చ పెట్టి ఒప్పించాలన్నారు. ప్రజల ఆలోచనలను మనం అందుకోవాలన్నారు. వారి వేగాన్ని మనం అందుకోవాలన్నారు. కేటీఆర్ చేతుల మీదుగా త్వరలో బైపాస్ రహదారికి శంకుస్థాపన, సమీకృత మార్కెట్, టౌన్ హాల్, ఎస్పీ కార్యాలయాలను ప్రారంభింపజేస్తామన్నారు. అనంతరం భారీ బహిరంగసభ నిర్వహిస్తామన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కదలికలే నాయకుల ప్రతిభకు గీటు రాయన్నారు. మూడేళ్లలో కట్టిన కాళేశ్వరం ఎత్తిపోతల దేశ, విదేశీ ఇంజనీరింగ్ నిపుణుల ప్రశంసలు అందుకుంటున్నదన్నారు. విమర్శలకు ప్రజల తీర్పుతోనే సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు బీఆర్ఎస్ వెంట ఉన్నారని, వారి మద్దతు మనకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతమ్మ, జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్ష్మయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా పార్టీ శిక్షణా కమిటీ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు గౌని బుచ్చారెడ్డి, లక్ష్మారెడ్డి, ఎత్తం రవిలు జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, మాజీ చైర్మన్లు, రైతుబంధు సమితి అధ్యక్షులు, వార్డు మెంబర్లు, పార్టీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం పట్ల సిబ్బంది శ్రద్ధ చూపాలి : కలెక్టర్



నవ తెలంగాణ- వనపర్తి

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి వైద్యం పట్ల వైద్య సిబ్బంది శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎం సి హెచ్ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను తనిఖీ చేశారు. వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా అందించే వైద్య సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా వార్డులలో అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ఆస్పత్రిలో అందే సేవలను గురించి రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పట్టణ సమీపంలోని పొడి వ్య ర్థ వనరుల సేకరణ కేంద్రం డంపింగ్ యార్డును కలెక్టర్ తనిఖీ చేశారు అలాగే జంతు నియంత్రణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. టేకోమా చెట్లు పెట్టవలసిందిగా మున్సిపల్ కమిషనరును ఆదేశించిన కలెక్టర్. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేందర్, డాక్టర్ రాజ్ కుమార్, రాజేంద్ర గౌడ్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి

నవతెలంగాణ- వనపర్తి

అర్హులందరికీ డబల్ బెడ్రూంలు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 2006, 2007 సంవత్సరాల్లో పెద్ద ఎత్తున పోరాటం చేసిందన్నారు. అప్పుడున్న ప్రభుత్వం ఇళ్లస్థలాలకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం అర్హులకు డబుల్ బెడ్ రూమ్లు ఇస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. వనపర్తి పట్టణంలో కూలి పని, బీడీ కార్మికులు నిరుపేదలైన చాలామంది కిరాయి ఇళ్లలో నివాసం ఉంటున్నారని, సిపిఎం రెండో దశ పోరాటం, నిరాహార దీక్షలు, ధర్నాలు చేసి ఎమ్మార్వోకు వ్యక్తిగత దరఖాస్తులు ఇచ్చామన్నారు.ఎంఆర్ఓ, మున్సిపాలిటీ క్షేత్రస్థాయి సర్వే చేసి గుర్తించారని, ప్రభుత్వం ప్రకటించిన డబల్ బెడ్ రూమ్ లిస్టులో అర్హులకు ఇల్లు మంజూరు కాకుండా అనర్హులకు ఇండ్లు మంజూరు చేశారన్నారు. రెవెన్యూ టీం మళ్లీ సర్వే చేస్తున్నారన్నారు. ఈ సర్వే కూడా తూ తూ మంత్రంగా జరుగుతున్నాయని, రెవెన్యూ టీం ప్రతి ఇల్లు తిరగాలని, సర్వే జరిగిన తర్వాత వార్డు సభలు జరిపి అర్హుల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నదన్నారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం.,

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నెంచర్ల గ్రామంలో సోమవారం రాత్రి దాదాపు 10:00 ప్రాంతంలో ఎస్సీ కాలనీ నందు ఎద్దుల రాజు గల ఇంటిలో ఒక్కసారిగా సిలిండర్ పేలడంతో ఇల్లు పెంకుటిల్లు కావడంతో పూర్తిగా మంటలు చెలరేగి ఇంటికి గల కట్టెలు మంటలు అంటు కోవడం తో కాలనీ ప్రజలు భయంతో గురి అయ్యారు. ఇంట్లో ఉన్న రాజు కుటుంబ సభ్యులు బయటకు వచ్చారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం రాత్రి ఒక్కసారిగా పేలిన శబ్దం వచ్చిందని, ఒకసారిగా మంటలు చెలిరేగాయని, ఇంట్లోని వారు బయటకు రావడంతో, కాలనీ ప్రజలు ఒకసారి భయపడి ఇండ్ల నుండి బయటకు పరుగులు తీశారని తెలిపారు. దీనితో ఇంట్లోనే రాజు, ఇంట్లోనే మొత్తం సామాగ్రి పూర్తిగా దగ్ధమైనవి బట్టలు వంట సామాగ్రి మరియు పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారులు మంగళవారం ఉదయం గ్రామాన్ని సందర్శించి నివేదిక రాసుకుపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. రాజు కుటుంబాన్ని ఆదుకోవాలని కాలనీ వాసులు, గ్రామస్తులు కోరారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో వివిధ పార్టీల యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపీపీ గుంత మౌనిక ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, సర్పంచ్ గాదం రాణి పరమేష్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## 27న ఉద్యోగమేళ

నవ తెలంగాణ వనపర్తి రూరల్

జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం వనపర్తి ఆధ్వర్యంలో ఈనెల 27న పిఎంకెకే సెంటర్ రామాలయం దగ్గర సరస్వతి శిశు మందిర్ నందు ఉదయం 10. 30 గంటలకు ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మహమ్మద్ జానీ పాషా తెలిపారు. సుస్థిర ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ హైదరాబాద్, ధ్రువంత్ సొల్యూషన్ జడ్చర్ల, శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్స్ లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్స్ డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ పూర్తి చేసిన వారు అభ్యర్థుల వయసు 18 నుండి 25 సంవత్సరాల లోపు ఉండవలెనని ఆసక్తి గలవారు ఉద్యోగమేలకు సర్టిఫికెట్ ఆధార్ కార్డు బయోడేటా ఫారంతో రావాలని ఎంపికైన అభ్యర్థులకు నెలకు పదివేల నుండి 18 వేల వరకు జీతం ఇవ్వబడుతుందని మిగతా వివరాల కొరకు 9948568830, 9550205227, 9912605508 సంప్రదించగలరు.

## 29న హమాలీల 'చలో హైదరాబాద్'

వనపర్తి : బజార్/ రైస్ మిల్/ కొనుగోలు కేంద్రాల ఆల్ హమాలీల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 29న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అల్ హమాలి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుట్ట ఆంజనేయులు తెలిపారు. సోమవారం బజార్/ రైస్ మిల్/ కొనుగోలు కేంద్రాల ఆల్ హమాలీ సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో వనపర్తి బజార్ హమాలీ యూనియన్, తోపుడు బండ్ల హమాలీ యూనియన్ ల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. ఏప్రిల్ 29న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని చలో హైదరాబాద్ కు అధిక సంఖ్యలో తరలి రండని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆల్ హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శాంతయ్య, గోవింద్, సూరి, బాలస్వామి, రాంచెందర్, కురుమూర్తి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు సమస్యలను పరిష్కరించాలి



నవ తెలంగాణ- వనపర్తి

ఉపాధి కూలీలకు సమస్యలను పరిష్కరించాలని, ఉపాధి కూలీల గోస పట్టించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిఆర్డిఏ జిల్లా అధికారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. కూలీలకు వంద రూపాయల కూలీ ఇవ్వడం తప్ప ఏ ఇతర సౌకర్యాలు కల్పించడం లేదని డిఆర్డిఏ పీడీకి పలుమార్లు విన్నవించామని గుర్తు చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా జిల్లాలో జరుగుతున్న పనుల్లో వేలాదిమంది వ్యవసాయ కూలీలు తమ కడుపు నింపుకొనుట కోసం ఎర్రటి ఎండల్లో ఎండ దెబ్బను కూడా లెక్కచేయకుండా పనులు చేస్తున్న కూలీల గోసను అధికారులు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. అయినా పిడి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఉపాధిలో కూలీలకు కఠినమైన నిబంధనలు, కఠినమైన టైమింగ్స్, చాలీచాలని కూలీ, కనీసం రవాణా సౌకర్యం లేని బ్రతుకు, మంచినీళ్ల కూడా తాపలేని స్థితి, నీడ నెరుగని నిర్భాగ్యుల జీవితాలు గాలిలో దీపంలా అరచేతిలో పెట్టుకొని పనులు చేస్తున్న వేలాది మంది కూలీలు మన జిల్లాలో ఉన్నారు. కనీస సౌకర్యాలు లేకుండా కూడా పనులు చేస్తున్న వారి గోసలను కూడా చూడని జిల్లా కలెక్టర్ మరియు డిఆర్‌డిఎపిడి జిల్లాలో ఉన్నారు. ఇప్పటికీ జిల్లాలో పని ప్రదేశాలలో కనీసం టెంట్లు ఇచ్చి కూలీలకు నీడనివ్వలేని దౌర్భాగ్య స్థితి నేడు జిల్లా లో కొనసాగుతోంది. వేసవిలో పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలకు సమ్మర్ అలవెన్సులు గతంలో మాదిరిగా కల్పించాలన్నారు. డిమాండ్ చేస్తున్నాము. ప్రతి వ్యవసాయ కూలీకి రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి ప్రతి జాబు కార్డుకు 200 రోజుల పని దినాలను కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించాలని డిఆర్‌డిఎ జిల్లా అధికారికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్. అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, ప్రసన్న జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఆరిన వడ్లను కొనుగోలు చేయండి

నవతెలంగాణ - వనపర్తి



కల్లాల్లో ఆరబోసిన వడ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. రాజపేట దగ్గర ఏర్పాటు చేసిన రాజనగరం సింగల్ విండో వరి కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పరమేశ్వరాచారి మాట్లాడుతూ రైతులు సుమారు కొనుగోలు కేంద్రాలకు వారం పది రోజుల నుంచి వడ్లు తీసుకువచ్చి కొనుగోలు కేంద్రం దగ్గర ఆరబోసి వడ్ల తేమ శాతం వచ్చిన వడ్లను నేటి వరకు 4000 బ్యాగులు కొనుగోలు చేయడం లేదన్నారు. ఇంకా అక్కడ వడ్లు చాలా ఉన్నాయని, కాబట్టి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున రైతుల దగ్గర నుంచి తొందరగా కొనుగోలు చేయాలని ఆయన కోరారు. రాజనగరం సింగల్ విండో చైర్మన్ రఘు వర్ధన్ రెడ్డి ని ఫోన్లో సంప్రదించగా సానుకూలంగా స్పందించి రేపటినుండి హమాలీ లను ఎక్కువగా పెట్టి కొనుగోలు చేస్తామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు శంకర్ నాయక్, సూర్య నాయక్, జన్యా నాయక్, లక్ష్మి, శాంతమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాను మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లాను మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మలేరియా డే సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల నుండి అంబేద్కర్ చౌక్ వరకు వైద్య శాఖ ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2020లో 29 కేసులు అయ్యాయని 2021, 2022,2023 లో ఎలాంటి కేసులు లేవని ఇలాగే కొనసాగించి 2030 వరకు మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోరారు. ఇందు కోసం వైద్యశాఖ గ్రామ పంచాయతీ ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ.ఓ.సాయినాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, అధికారులు,డాక్టర్లుసిబ్బంది ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో ప్రపంచం మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం తిప్పడం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆత్మకూరు ఆరోగ్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. మలేరియాను అంతమొందించడానికి సమాజంలోని ప్రజలు ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయుబ్ ఖాన్ఎస్.యు., హెల్త్ సూపర్వైజర్ ఏ సురేందర్ గౌడ్, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## వ్యవసాయ భూమిలో రహదారిని వేసిన వారిపై చర్య తీసుకోవాలి

- మహిళా రైతు నెమలి అనిత

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అనుమతి తీసుకోకుండా అన్యాయంగా వ్యవసాయ భూమి లో ట్రాక్టర్ వెళ్ళే రహదారిని వేసిన వారిపై చర్య తీసుకోవాలని మహిళా రైతు నెమలి అనిత మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహిళా సన్నకారు రైతు నెమలి అనిత మాట్లాడుతూ నవాబ్‌పేట మండలం, ఇప్పటూర్ గ్రామనివాసి. నాకు లింగంపల్లి శివారు లో గల సర్వే నం 4/అ/ఎ, 4/అ/బి, వ్యవసాయ భూమి ఉంది. ఈ వ్యవసాయ భూమి డాక్యుమెంట్ రి.నెం. 3257/2007 మరియు 32582007 ద్వారా శ్రీ వాసా రెడ్డి, శ్రీమతి వెంకటేశ్వరమ్మ, శ్రీ రామి రెడ్డి, శ్రీ పాండు రంగా రెడ్డి ల ద్వారా 14-02-2007 నాడు శ్రీ ఎం శిరీష మరియు జెల్ల బుచ్చయ్య కొన్నారని అట్టి భూమిని 23-07-2015 డాక్యుమెంట్ రి.నెం. 5643/2015 ద్వారా నేను కొనుగోలు చేసినాని తెలిపారు. గత 16 సంవత్సారాలుగా నా పొలము లో లేని దారి ని గత నెల అనగా 06-03-2023 రోజు సమీపంలో ఉన్న కుంట నుంచి మట్టిని తరలించి నా భూమి లో ట్రాక్టర్/టిప్పర్ వెళ్లే రహదారిగా మాకు తెలియకుండా జేసీబితో రోడ్ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 8 నుండి 11 గంటల భూమిని పెద్ద రైతులు అన్యాక్రాంతంగా రోడ్డు వేశారని ఆరోపించారు. రైతు వేదిక కట్టేటప్పుడు రైతు వేదిక విద్యుత్ యాంత్రిక పోల్‌ని నా భూమి లోనే వేయగా అప్పుడు నేను అభ్యంతరం వ్యక్తం చేశానని ఇప్పుడు మరల రోడ్డు వేశారని తెలిపారు. మీ సేవలో మండల సర్వేకి కొలతలు చేయించగా నాకు సుమారు 8 నుండి 10 గుంటల భూమి తక్కువగా ఉంది అని తెలిసింది. పై విషయం లో శ్యామ్ సుందర్ రెడ్డి నాకు ఫోన్ చేసి బాట రోడ్డు విడిచి పెట్టుకోవాలని, కలెక్టర్ దగ్గరికి వెళ్ళినా నాకు ఏమీ కాదు అని మందలించి నన్ను మానసిక వ్యధకు గురిచేస్తున్నారని ఆవేదన చెందారు. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా రైతు నెమలి అనిత కోరారు.

## విద్యార్థులకు బహుమతులందజేత

ఆత్మకూరు : మండల పరిధిలోని జూరాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన ,చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు బాలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ,ఉపాధ్యాయులు ఏటినారాయణ ,స్వాతి, సేవా సమితి సభ్యులు జయ రాజు, ఆటో నరసింహ, విద్యా కమిటీ చైర్మన్ బాలరాజు , పాల్గొన్నారు.

## టిజిసిజిటిఏ. వనపర్తి జిల్లా కార్యవర్గ ఎన్నిక

వనపర్తి రూరల్ : వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ గెజిటెడ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్నికలు నిర్వహించారు. వనపర్తి జిల్లా నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ వెంకట ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వంగూరు నాగరాజు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డాక్టర్ జి రాజేందర్ ప్రకటించి పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రధాన ఆచార్యులు, వివిధ కళాశాలల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సంఘ ప్రాథమిక సభ్యులు పాల్గొని ఇరువురిని అభినందించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బలోపేతానికి నిర్విరామంగా కృషి చేస్తామని తెలిపారు.

## సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు గతంలో సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ భారతికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాడ్యుటీ యొక్క అర్హత సమస్య పైన 25 ఏప్రిల్ 2022 గౌరవనీయ సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా ఒక చారిత్రాత్మక తీర్పును ప్రకటించి నేటితో ఒక సంవత్సరం పూర్తి అవుతుందన్నారు. ,అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాడ్యుటి చట్టం 1972 ప్రకారం గ్రాడ్యుటివ్ అంగన్వాడి ఉద్యోగుల అర్హులని సుప్రీంకోర్టు పేర్కొన్నదని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 25 ఏప్రిల్ 2023 సుప్రీంకోర్టు తీర్పు మొదటి వార్షికోత్సవం సందర్భంగా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు చేస్తున్నామని పేర్కొన్నారు . కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మండల అధ్యక్షులు సంధ్యారాణి, ఏ.రాణి, స్వర్ణలత, సిఐటియు నాయకులు అల్లి హుసేన్, దామోదర్, పాల్గొన్నారు.

## 27న చలో నర్వ

నవతెలంగాణ- ఆత్మకూరు

ఈనెల 27వ తేదీన నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం మహాలునందు పిఎఫ్ నిధి కార్యక్రమం ఆప్కే నికాట్ కార్యక్రమం ఉంటుందని రాష్ట్ర ఐఎఫ్‌ఎస్ని కోడ్ నాయకులు పి అరుణ్ కుమార్ ఒక పత్రిక ప్రకటనలలో పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రావిడెంట్ ఫండ్( పిఎఫ్ )లో ఉన్న తప్పులను సరి చేయడానికి రిటైర్మెంట్, డెత్ క్లైమ్ చేసుకోవడం కోసం, జెయింట్ డిక్లరేషన్ ద్వారా సరి చేసుకోవడం కోసం, నేరుగా నిధి ఆప్కే నికార్ట్ కార్యక్రమం పిఎఫ్ అధికారులు జిల్లాకు నేరుగా రావడం జరుగుతుందన్నారు. కావున ఈనెల 27వ తేదీనాడు నర్వ మండల కేంద్రం నందు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు పిఎఫ్ అధికారులు రాష్ట్ర అధికారి ఏం రాజశేఖర్ అధికారులు వస్తున్నారని తెలిపారు.

## విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి.



పెద్దమందడి : వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారము వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి మండల పోలీస్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, క్షుణ్ణంగా తనిఖీచేశారు. పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను పెద్దమందడి ఎస్సై హరిప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ లో రోజువారిగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను పరిశీలించారు. రిసెప్షన్ కౌంటర్ ను సందర్శించి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం నమోదు చేసిన రిసెప్షన్ డైరీని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రచయిత కె మూర్తి మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో వనపర్తి ఆనందరెడ్డి, కొత్తకోట సీఐ శ్రీనివాసరెడ్డి, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరూరా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ఆత్మకూరు : ఉమ్మడి మండలాల్లో అయిన ఆత్మకూరు అమరచింత పట్టణాలలో మరియు గ్రామాలలో మంగళవారం టిఆర్ఎస్ జండాలో ఆయా పట్టణ గ్రామ అధ్యక్షులు ఎగరవేశారు ఆత్మకూరు పట్టణంలో జానకి రాములు, అమరచింతలు రమేష్ ముదిరాజ్ బిఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. కార్యక్రమాలలో పట్టణ, గ్రామ పార్టీ కమిటీ సభ్యులు, నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెబ్బేరు : టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెబ్బేరు పురపాలక కేంద్రంతోపాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేశారు. మండలంలోని తోమాలపల్లి కొత్త సుగూర్ పెంచికలపాడు తదితర గ్రామాల్లో పార్టీ జెండాను సర్పంచులు అరుణా మధు జూదం వెంకటేష్ గోవింద నాయుడు ఆవిష్కరించారు.మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ వైస్ చైర్మన్ కర్రెస్వామి మాజీ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గౌని బుచ్చారెడ్డి కౌన్సిలర్ ఎల్లారెడ్డి కో ఆప్షన్ ఎండి ముస్తాక్ నాయకులు వేణు యాదవ్ మేకల ఎల్లయ్య సంతోష్ సుబ్బ రాము తదితరులు పాల్గొన్నారు.




కొత్తకోట :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కొత్తకోట మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని, సింగిల్ విండో అధ్యక్షుడు వంశిధర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రావుల సురేంద్రనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు బాబు రెడ్డి, అమ్మపల్లి బాలకృష్ణ, శ్రీనుజి, శేఖర్ గౌడ్, గోపాల్ రెడ్డి, హెూటల్ రాజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : కొల్లాపూర్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి వీపనగండ్ల మండలంలోని కార్యకర్తలు ప్రజాప్రతినిధులు భారీగా తరలి వెళ్లారు. మండల కేంద్రంలో పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కిందన్నారు. కార్యక్రమంలో వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి మండల రైతు బంధువ అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, బి ఆర్ఎస్ మండల నాయకులు కర్నాకర్ రెడ్డి మల్లయ్య యాదవ్ ఏటూరి కురుమయ్య, జె నారాయణ, రజాక్ శివ యాదవ్ ఉన్నారు.

### బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మె కూల్చివేత కేసు నమోదు

గండీడ్ : బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మె కూల్చివేత కేసు నమోదు చేసిన ఘటన మండల పరిధిలోని జిన్నారం తండాలో చోటుచేసుకుంది ఎస్సై సైదయ్య కథనం ప్రకారం గత 9 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ సిసి రోడ్ పక్కన బీఆర్ఎస్ రాజకీయ పార్టీకి చెందిన జెండా దిమ్మెను కట్టి పార్టీ జెండాను ఏర్పాటు చేసుకున్నారు.మంగళవారం ఉదయం 8.30 ప్రాంతంలో తండాకు చెందిన కేతావత్ గాంగ్య ఉద్దేశపూర్వకంగానే ఇంటి ముందున్న బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెను గడ్డపారతో పగలగొట్టాడని ఫిర్యాదు మేరా కేసు నమోదు చేయడమైనదని ఎస్ఐ తెలిపారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

• కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న



నవ తెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలోని ఐఎంబీ హైస్కూల్ ఎదురుగా ఉన్న కుంచెరికల్ కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని ఆదుకోవాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట కేవీపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమాన్ని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో 30 ఏళ్లుగా నివాసం ఉంటూ ఓటు హక్కు కల్గి ఉన్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకొని ఆ తర్వాత కుంచెరికల్ కుటుంబాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఎస్టీకి వచ్చే పథకాలాన్ని వీరికి వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు సారథి, శంకర్, మహేష్, సాయిరామ్, కోటేశ్వర్, సులేమాన్, శకుంతలమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

## పెంచిన వేతనాలు అమలుచేయాలి

నవతెలంగాణ- కందనూలు

కార్మికులకు పెంచిన వేతనాలు అమలుచేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ అన్నారు. మంగళవారం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మంత్రి హరీష్‌రావుకి ఆస్పత్రి పారిశుద్ధ్య సెక్యూరిటీగార్డ్ పేషంట్ కేర్ కార్మికులు సంతకాలసేకరణ చేపట్టారు. అనంతరం ఫ్యాక్స్‌ద్వారా మంత్రిహరీష్‌రావుకి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు దాదాపు 9నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలు అమలవుతున్న జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులు మాత్రం పాత జీతాలతోనే ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఒక్కపైసా జీతం పెరగలేదని కనీసం ఈ కొత్త టెండర్లనైనా ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలు అందుతాయని కోటి ఆశలతో ఎదురుచూసిన కార్మికులకు నిరాశ మిగులుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి కార్మికులు మణెమ్మ, మహేశ్వరి, గౌరమ్మ, అజ్మీరా, అలివేల, మహేశ్వరి, అలీ, గిరి, రేణుక, సంతోషమ్మ, మణెమ్మ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మిలియన్ మార్చ్‌కు తరలిన నాయకులు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

పాలమూరులో బీజేపీ ఆధ్వర్యంలో నిరుద్యోగ మిలియన్ మార్చ్ కార్యక్రమానికి అచ్చంపేట నుంచి మంగళవారం బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండికారి బాలాజీ, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**అచ్చంపేట రూరల్ :** జిల్లాలోని దివ్యాంగులు 2022-23 ఆర్థికసంవత్సరానికిగానూ ఉపకరణాలకోసం దరఖాస్తు చేసుకోవాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగుల కోసం రిట్రోఫీటెడ్ మోటార్ వెహికిల్స్, బ్యాటరీ వీల్‌చైర్స్, ల్యాప్‌టాప్‌లు, 4జి స్మార్ట్‌ఫోన్లు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, చంకకర్రలు, వినికిడి యంత్రాలు, అంధుల చేతికర్రలు పంపిణీ చేయ నున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన దివ్యాంగులు మే నెల 7 తేదీ పొడిగిం చిందని, ఆ లోగా ఆన్‌లైన్‌లో https:// tsobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న వారు సంబంధిత ధృవపత్రాలతో దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అందించాలని కోరారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెద్దకొత్తపల్లి :** మండల పరిధిలోని గంట్రావుపల్లిలో మంగళవారం గ్రామ సర్పంచ్ పగిడాల చిన్నయ్య, కొత్తపేట సింగిల్‌విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్‌తో కలిసి వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరాలను గుర్తించి ప్రభుత్వం గ్రామాలలోని వరికొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రాముయాదవ్, సీసీ వెంకటస్వామి, కోట్ల సుధాకర్‌రావు, కారోబార్ శ్రీనివాసులు ఆచారి పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలి

**కందనూలు:** అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ అన్నారు. మంగళవారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలతో కలిసి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి వెంకటరమణమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రాట్యూటీ చెల్లింపు చట్టం 1972 ప్రకారం గ్రాడ్యుటీకి అంగన్వాడీ ఉద్యోగులు అర్హులని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చిందన్నారు. గౌరవ వేతనం పేరుతో అంగన్వాడీ ఉద్యోగులు పొందుతున్న పారితోషికాన్ని తప్పనిసరిగా వేతనంగా పరిగణించాలని సుప్రీం కోర్టు ఆదేశించిందన్నారు. పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించడానికి అంగీకరించిందన్నారు. తెలంగాణ ప్రభు త్వం అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి నీరజ, ప్రాజెక్టు నాయకురాలు వరలక్ష్మి, భాగ్యమ్మ, లలిత, దర్జీబాయ్, శ్యామల పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా : ఎస్సై

**ఊరుకొండ:** శాంతిభద్రతల పరిరక్షణకు సాయశక్తుల కృషి చేస్తానని ఊరుకొండ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నరేష్ తెలిపారు. మంగళవారం ఊర్కొండ నూతన ఎసైగా నరేష్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న లక్ష్మణ్ నాయక్ ఎస్పీ కార్యాలయం అటాచ్ కాగా.. మహబూబ్‌నగర్ జిల్లా ముసాపేటలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నరేష్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, అక్రమ ఇసుకను, అవినీతి, అక్రమాలను అరికట్టేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజలు ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

## సీపీఆర్‌పై శిక్షణ

**బల్మూరు:** మండల కేంద్రంలో మంగళవారం రైతువేదికలో సీపీఆర్ లైఫ్‌సేవింగ్ టెక్నిక్ అనే అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బందికి ఇతర శాఖల అధికారులకు, అంగన్వాడీలకు కార్డియో పల్మనరీ రీసేసిటేశన్ సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం డాక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ... వయసుతో నిమిత్తం లేకుండా జీవనశైలి వ్యాధులైన కార్డియాక్ అరెస్టుకు చాలామంది గురవుతున్నారని, హాస్పిటల్‌కు తరలించే లోపు చేసి సీపీఆర్ అత్యవసర ప్రథమ చికిత్స అని తెలియజేశారు. శంకర్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు నేర్చుకోవాల్సిన లైఫ్ సేవింగ్ టెక్నిక్ అని ఈ ప్రక్రియను వివరించారు. శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరిచే ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కృష్ణానాయక్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి, ఐసీడీఎస్ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లమలవాసికి అరుదైన గౌరవం

**అచ్చంపేట రూరల్:** నల్లమల వాసి కవి గాయకులు చిత్రకారులు ఆయన మండికారి బాలాజీకి జాతీయ సాహితీ పురస్కారం ఎంపిక కావడం చాలా హర్షించదగ్గ విషయమని అంజలి మాతా సేవా సమితి మిత్రమండలి సభ్యులు రాజపుత్ర సునీ తాబాయి, బీసం ఆంజనేయులు, గంగాపురం శ్రీనివాస్, బాణాల హరీష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏప్రిల్ 30న హైదరాబాద్ పటాన్చెరులో తెలుగు వెలుగు సాహిత్యవేదిక ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సాహిత్య సంబరాలకు జిల్లా నల్లమలవాసి కవి గాయకులు చిత్రకారులు అయిన మండికారి బాలాజీకి తెలుగు వెలుగు సాహిత్య వేదిక అధ్యక్షుడు కేవీఎస్ ఎస్ఎన్ మూర్తి, ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు ఆహ్వానం అందించి జాతీయ సాహితీ పురస్కారానికి ఎంపిక చేయడం ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

## దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలి

**కందనూలు:** ప్రతి ఒక్కరూ దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని దోమతెరలు వాడాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ అన్నా రు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ సందర్భంగా ఆయన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో డాక్టర్ రవికుమార్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ.. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఆ బైట్, పిచికారి చేయాలని, దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్, వారానికి రెండు సార్లు చేయాలని తదితర క్రిమినాశన మందులు స్ప్రే చేయాలన్నారు. జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దోమలు కుట్ట కుండా జాగ్రత్తలు పాటించాలని దోమతెరలు వాడాలని, మస్కిటో కాయిల్స్ వాడాలని, కిటికీలకు జాలీలు బిగించుకోవాలని, మస్కిటో బ్యాట్స్ వాడాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తెలియజేశారు. వైద్యులు నారాయణస్వామి, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్ శ్రీనివాసులు, ఆరోగ్య విస్తరణ అధికారులు సాగర్, నిరంజన్, విజయ్ కుమార్, రాజేశ్వర్, కేశవులు, శ్రీధర్, దేవేందర్, ల్యాబ్ టెక్నీషియన్లు ప్రభాకర్ రెడ్డి, నారాయణ, కళ్యాణ్, కొండలయ్య పాల్గొన్నారు.



# వీవోఏలకు రూ. 26 వేలు ఇవ్వాలి

• సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్




**కందనూలు:** వీవోఏలకు కనీస వేతన రూ. 26వేల రూపాయలు, అదేవిధంగా సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తొమ్మిదిరోజు వీవో ఏలు నిరవధిక సమ్మెలో భాగంగా కండ్లకు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ నిరసనకు మద్దతూ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న ఐకేపీ, వీవోఏలపై ప్రభుత్వం కక్ష పూరిత ధోరణి అవలంబిస్తుందని ఆయన అన్నారు. కేవలం 130 రూపాయల రోజువారి వేతనంతో పనిచేస్తున్న వారి సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయమైన తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వీవోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సుమతి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి:** వీవోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని కండ్లకు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మంగళవారం తొమ్మిదిరోజూ వీవో ఏలు నిరవధిక సమ్మెలో భాగంగా కండ్లకు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వర్దం పర్వతాలు నిర సనకు మద్దతూ తెలుపుతూ వీవోఏలు గ్రామంలోని మహిళలను చైతన్యం చేస్తూ గ్రూపు లుగా ఏర్పాటుచేసి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను బ్యాంకు రుణాల ద్వారా మహిళలకు ఆర్థికంగా సామాజికంగా ఎదగటానికి వీవోఏలు ముఖ్యపాత్ర వహిస్తున్నారని తెలియజేశారు. వారికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని వారిని సెర్ప్ ద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యపాక హన్మంతు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేష్, సీపీఎం మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, వీవోలకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. వీవోఏ గౌరవ అధ్యక్షుడు బోనాసి శుభకర వీవోఏల మండల అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి వెంకటమ్మ, మహమ్మదా బేగం, రాజేశ్వరి, రాధ, ఆంజనేయులు, రవి, శశిరేఖ, రామకృష్ణ, మునిస్వామి, రాజు, ఎల్లస్వామి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

**తెలకపల్లి :** రాష్ట్రంలో ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం 9వరోజు వీవోఏలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి వచ్చిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావుకు దీక్షా శిబిరం వద్ద వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హన్మంతరావు మాట్లాడుతూ.. తమ సమస్యలను ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీవోఏలు మాట్లాడుతూ.. వీవోఏలకు ఉద్యోగభద్రత కల్పించి కనీసవేతనం రూ. 26 వేల రూపాయలను ప్రకటించాలని తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్య క్షురాలు నాగలక్ష్మి కార్యదర్శి సుధా, కో-శాధికారి మల్లేష్, ఉపాధ్యక్షుడు ఖాజాజీ, వీవోఏలు అరుంధతి, విజయ, నీలమ్మ, భాగ్య, ఉమా, శివ, అంజలి, భార్గవి, మహాలక్ష్మి, విజయలక్ష్మి, గిరిజమ్మ, పరహత్‌బేగం, రామకృష్ణ పాల్గొన్నారు.

**బల్మూరు:** మండల కేంద్రంలో వీవోఏల ఎనిమిదోరోజు నిరవధిక సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి ఎం శంకర్‌నాయక్ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీవోలకు ప్రమాదభీమా సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ, ఈపీఎఫ్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తామని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు పాండు, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, హన్మంతు, కృష్ణయ్య వెంకటాచారి భాగ్యమ్మ, సునీత, మైముదా బేగం, లలిత శంకర్ సుధాకర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**వంగూరు:** గత 9 రోజుల నుంచి వీవోల సమస్యలపై పరిష్కరించాలంటూ సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందిం చకపోవడంలో విడ్డూరంగా ఉందని జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం వీవోలందరూ కలిసి కళ్లకు గంతలు కట్టినిరసన తెలిపారు. వారికి సంఘీభావం తెలుపుతూ సంపూర్ణ మద్దతు ఇచ్చారు. రామస్వామి, లక్ష్మమ్మ, రవికిరణ్, బాలస్వామి, భాస్కర్, సైదులు, చిన్నమ్మ, రాధ, విజయ, సువర్ణ, శకుంతల పాల్గొన్నారు.

**పెద్దకొత్తపల్లి :** మండల కేంద్రంలోని మంగళవారం నూతన బస్సు షెల్టర్ వద్ద చేపట్టిన ఐకేపీ, వీఎవోలు నిరవధిక సమ్మెను ఏవోలు వినూత్న రూపంలో కళ్లకు నల్లబ్యాడ్జీలతో గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వీవోఏలు అధ్యక్షుడు గండు వెంకటయ్య, కార్యదర్శి సావిత్రి, జగన్మోహన్, మండల వీవోలు సాయిప్రకాష్, గోపాల్, సావిత్రమ్మ, నవనీత, రజిని, సురేఖ, కురుమయ్య, రాజు, జగన్, కాశన్న, నజియా, పార్వతమ్మ, తిరుపతమ్మ, శివమ్మ, శివలీల, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.










## మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

• ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ మలి ఉద్యమ నాయకుడై స్వరాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల అభ్యున్నతికి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పాటుపడుచుండగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధి, చెన్నారంగేట్ సమీపంలోని లలితా ఉమామహేశ్వర జిన్నింగ్ మిల్లులో నిర్వహించిన నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ ఆత్మీయ సభకు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చేసుకోవడానికి సీఎం కేసీఆర్ దేశ రాజకీయాలను ప్రక్షాళన చేసే విధంగా ముందుకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కలిసికట్టుగా దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను రైతునడ్డి విరిచేలా పాలన కొనసాగిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతూ అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. భావి తరాల భవిష్యత్ నిర్మాణంకోసం క్షేత్రస్థాయి కార్యకర్తల నుంచి నియోజకవర్గం స్థాయి వరకు ప్రతి ఒక్కరూ మూడోసారి తెలంగాణ సీఎంగా గెలిపించేందుకు కంకణ బద్దులై పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మంత్రియానాయక్, రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు పోకల మనోహర్, పురపాలిక చైర్మన్ నరసింహగౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ బలుస అరుణ, ఎంపీపీలు అరుణ, శాంతాబాయి లోక్యనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు, రవీందర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు పుల్జాల రమేష్, రాజేశ్వర్ రెడ్డి, పెరుమల్లా చెన్నకేశవులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బీరం



**కొల్లాపూర్:** రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని నియోజక వర్గ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. రైతు సంక్షేమం దృష్ట్యా సీఎం కేసీఆర్ రైతుబంధు ప్రవేశపెట్టి ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మండల కేంద్రంలో ఒక గురుకుల పాఠశాల ఉండే విధంగా నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ధ్యేయంగా కృషిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సాగునీరు తాగునీరు లక్ష్యం కోసం ప్రాజెక్టుల ద్వారా సాగునీరు విడుదల చేసి రైతన్న కళ్లలో ఆనందం చూస్తున్నామని ఈ రోజుల్లో ఎక్కడ చూసిన పాడిపంటలు పుష్కలంగా పండుతున్నాయని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సీఎం కేసీఆర్‌ను కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎంతో ఉత్సాహంతో కృషి చేస్తున్నారని మరొకసారి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి పట్టం కట్టి నియోజకవర్గం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, ఎంపీపీ బొజ్జనాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా మండలాల మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన గులాబీ జెండా

• ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**కందనూలు:** బీఆర్ఎస్ ఆవిర్భవ దినోత్సవ నేపథ్యంలోపట్టణంలోని తేజా కన్వెన్షన్‌హాల్లో బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి, ఎంపీ రాములు, రాష్ట్ర నాయకులు డీసీసీబీ డైరెక్టర్ జక్కరఘునందన్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, అనంతరం పార్టీ జెండాను ఆవిష్క రించిన ఎమ్మెల్యే ఎంపీఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపానికి, పూలమాలలువేసి నివాళులర్పించారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, వివిధ గ్రామాల అధ్యక్షులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

**తెలకపల్లి :** ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్ఎస్ ఆవిర్భవ దినోత్సవ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి మండలంలోని అన్ని గ్రామాల, పట్టణ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకుల ఆధ్వ ర్యంలో ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ గులాబీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఈదులనరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త జాతీయ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదులు నరేందర్‌రెడ్డితోపాటు, ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హన్మంతరావు, ఎంపీపీ కొమ్ము మధు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతుబంధు అధ్యక్షుడు సింగిల్ విండో చైర్మ న్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేట రూరల్:** బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని లింగాల చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు, కా ర్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

**బిజినేపల్లి:** మండలంలోని పలు గ్రామాల్లో టీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. పాలెంలో టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోవింద్ శ్రీనివాసులు టీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ గోవిందు, లావణ్య గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని వసురంతండా, ఎర్రగుంటతండా, చిన్నపేరు తండా పలు గ్రామాల్లో టీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.

**వంగూరు:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని 27 గ్రామపంచాయతీలలో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జెండా ఎగురవేసినట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ బీమమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కిలావణ్య, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, టౌన్ ప్రెసిడెంట్ జంగయ్య, మాజీ అధ్యక్షుడు గణేష్‌రావు, హరినాథ్, రాజారంగారావు, ప్రవీణ్‌రెడ్డి, లాలుయాదవ్, ఎల్లా గౌడ్, వెంకటస్వామి, డిండి బాలస్వామి, నరేందర్‌గౌడ్, మురళి, శ్రీను, కమలాకర్, సాయిలు పాల్గొన్నారు.




## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

• కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్



నవతెలంగాణ -కందనూలు

ఏప్రిల్ 29న రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ మన్ననూర్ పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఏప్రిల్ 29న మన్ననూర్‌లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డైగ్నస్టిక్ సెంటర్, చెంచులక్ష్మి రెస్టారెంట్, స్వయం ఉపాధి యూనిట్ల గ్రౌండింగ్, సీసీరోడ్ల శంకుస్థాపన తదితర కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఇందుకు అవసరమైన ప్రోటోకాల్, ఓవరాల్ ఇన్‌చార్జి బాధ్యతలు ఆర్డీవో అచ్చంపేటకు అప్పగించారు. అయినోల్‌లో బహిరంగ సభలో పాల్గొంటారని ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు బాధ్యతలను డీటీడీవోకు అప్పగించారు. ఎంఎస్‌యంఈ స్వయం ఉపాధియూనిట్ల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేవిధంగా చూడాలని ఆదేశించారు. రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటన కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో పాండునాయక్, డీటీడీవో కమలాకర్‌రెడ్డి, ఆర్ సీవో నాగార్జున, జీజీస్ మేనేజర్ సంతోష్, పీవోఐ టీడీపీ మేనేజర్ జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**కందనూలు:** ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ పాఠ శాలలకు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో 1050పుస్తకాలను వితరణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. క్లాస్మేట్ క్లబ్ సేవలను ప్రశంసించారు. విద్యార్థులు, యువకులు ఈ వేసవి కాలంలో పుస్తకాలను విరివిగా చదివి విజ్ఞా నాన్ని పెంచుకోవాలని, పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లాస్‌మెట్ క్లబ్ వ్యవస్థాపకులు వాసా రాఘవేందర్, రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శి రాజయ్య, జిల్లా అధ్యక్షుడు కందూరి లక్ష్మణస్వామి, ప్రధాన కార్యదర్శి చిపుళ్ల పల్లి రమణ, జిల్లా సాహిత్య కమిటీ చైర్మన్ బాలరాజు, వాణిజ్య కమిటీ చైర్మన్ సంబు శ్రీనివాసులు, అంజయ్య, నిరంజన్, జానయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ -కందనూలు

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలు జిల్లాలోని నాగర్ కర్నూలు, అచ్చంపేట్, కొల్లాపూర్, కల్వకుర్తి డివిజన్ కేంద్రాల్లో మంగళవారం ప్రారంభమయ్యాయి. నాగర్‌కర్నూల్‌లో రెండు, కల్వకుర్తిలో రెండు, అచ్చంపేటలో రెండు, కొల్లాపూర్‌లో రెండు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను డీఈవో గోవిందరాజులు, జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్‌రావు, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్ తిమ్మాజిపేట్ ఎంఈవో శ్రీనివాసులు పరిశీలించారు. ఉదయం 9:00 గంటల నుంచి 12:00 గంటల వరకు పరీక్షలు జరిగాయి. ఇంటర్మీడియట్‌కు 643 మంది విద్యార్థులకు గాను 75మంది గైర్హాజరు కాగా 568మంది పరీక్షకు హాజరయ్యారు. అలాగే పదోతరగతి పరీక్షకు 474మంది గాను 424 మంది విద్యార్థులు హాజరుకాగా 50మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

## ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

నవ తెలంగాణ- కందనూలు

జిల్లాలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పనిముట్లు ఇచ్చి పనిప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లకమిటీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపా ధిహామీ పథకం ప్రారంభమైన సంత్సరంలో కూలీలకు ప్రభుత్వ అధికారులు పనిముట్లు ఇచ్చి ఇప్పటివరకు మళ్లీ ఇవ్వలేదని అన్నారు. పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి కోత విధించి కూలీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. కూలీలకు సంవత్సరంలో 200 రోజులు పనికల్పిస్తూ రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలస్వామి, మీసాల వెంకటయ్య, కృష్ణయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణ

నవతెలంగాణ -కందనూలు

తెలుగు సాహిత్య రంగానికి తమ విలక్షణమైన రచనల ద్వారా విశిష్ట సేవలు అందించిన కవుల జీవిత చరిత్రలను విద్యార్థుల చేత ఉపాధ్యాయులు చదివించాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. మంగళవారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ గౌరవ సలహాదారులు కవి రచయిత వేదార్థం మధుసూదన శర్మరచించిన అక్షర శిల్పాలు గ్రంథాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యాసాలు రాయడం, ప్రాజెక్టుపనులు, పుస్తక సమీక్షలు మొదలైనవి సులభంగా చేయుటకు ఉపయోగపడే విధంగా మధుసూదన శర్మ ఈ గ్రంథాన్ని రచించారని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు శ్రీ బీ విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసులుగౌడ్, సభ్యులు కే జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలు నిర్వహించాలి

నవతెలంగాణ- అచ్చంపేట

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు, రైతుల కోసం వైద్య శిబిరాలు నిర్వహించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంజి యాదవ్ అన్నారు. మంగళవారం మార్కెట్‌యార్డ్‌ను సందర్శించి మాట్లాడారు. వేరుశనగ పంట, అమ్ముకోవడానికి మార్కెట్‌కు వస్తున్న రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నా రని, తాగునీటి కోసం రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రైతుల కోసం వైద్య శిబిరాలు, పశువుల కోసం పశువైద్య శిబిరాలు నిర్వహించాలని నిబ్బందులు ఉన్నప్పటికీ అధికారులు అమలు చేయడం లేదన్నారు. రైతులు విశ్రాంతి తీసుకోవాల్సిన భవనాన్ని తాళం వేసి మార్కెట్ సిబ్బంది వాడుకుంటున్నారు. దీంతో రైతులు చెట్లకింద విశ్రాంతి తీసుకుంటున్నారు. మార్కెట్ యార్డులో రైతులకు, హమాలి కార్మికులకు, చాట కూలీలకు అన్నపూర్ణ పతనం కింద ఐదు రూపాయలకు భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**వెల్దండ:** మండలంలోని కొట్రగ్రామానికి చెందిన శ్యాంపూరి రాములు రోడ్డు ప్రమాదంలో గాయపడి సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షుడు పొనుగోటి రవీందర్‌రావు రాముల కుటుంబ సభ్యులు పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశా రు. సేవా సమితి సభ్యులు నాగరాజుగౌడ్, భోగరాజు అర్జున్, బాలచంద్రయ్య, నీరటి నరసింహ, తిర్పతయ్య, వెంకటయ్య ఉన్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

**బిజినేపల్లి:** మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులకు కారణంగా దెబ్బతిన్న పంటలు వరి, మామిడి, మొక్కజొన్న, సపోటా పంట లను మండలంలోని మంగళవారం ఆయా గ్రామాల మహదేవన్ పేట, శాయంపల్లి, ముమ్మాయిపల్లి, వడ్డేమాన్ గ్రామాల్లో మండల రెవెన్యూ ఆఫీసర్ అంజిరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ నీతిరడ్డి, మండల గణాంకశాఖ అధికారి విస్తర ణ అధికారి కళ్యాణి, ఫరీద్, భాషా, మధు పరిశీలించారు.

## కొనసాగుతున్న వీవోఏల సమ్మె

**ధరూర్ :** గద్వాల మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి తొమ్మిదవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు వీవోఏలు మాట్లాడుతూ సర్వేలు ఎప్పటికప్పుడు మహిళా సంఘం సభ్యుల పురోగతిని పెంచే నిమిత్తం వీవోఏల పాత్ర ఎంతో ఉందన్నారు. వీఓఏలకు కనీస వేతనం కల్పించాలని కోరుతూ వీఓఏలు సమ్మె రాష్ట్ర సీఐటీయూ ఆధ్వర్యంలో కళ్లకు నల్లగుడ్డ కట్టుకొని రోజుకోతీరు వినూత్న కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని,ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీవోఏలు వెంకటేష్, లక్ష్మన్న ,తిమ్మన్న, సుధాకర్ కళావతమ్మ , అలివేలు , సౌమ్య , సుమలత పాల్గొన్నారు.

## మొబైల్ పోతే సీఈఐఆర్‌లో వివరాలు నమోదు చేయాలి : ఎస్పీ



**మరికల్ :** ఎవరైనా సెల్ పోగొట్టుకున్న, దొంగిలించబడిన వెంటనే (సీఈ ఐ ఆర్) నూతన అప్లికేషన్ లో వివరాలు నమోదు చేసి పోలీసులకు సమా చారం ఇవ్వాలని ఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలో ఎస్పీ మాట్లాడుతూ పడిపోయిన, దొంగలి ంచబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన స్వాధీనం చేసుకోవడానికి సీఐ ఆర్ ( సెంట్రల్ ఎక్విప్మెంట్ ఏజెన్సీ రిజిస్టర్) CEIR (Central equipment identity register) అనే వెబ్ సైట్‌లో సంబంధిత వివరాలను నమోదు చేసి పోలీసులకు సమాచారం ఇస్తే దొంగిలించబడిన , పోగొట్టుకున్న చరవాణి జాడను కనుక్కునే ఆస్కారం ఉందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పేర్కొ న్నారు. మండల కేంద్రానికి చెందిన భాస్కర్ యాదవ్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకు న్నానని మరికల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.స్పందించిన పోలీసులు మొబైల్ ఫోన్ ను సీఈ ఐ ఆర్ నూతన అప్లికేషన్ వెబ్సైట్లో సెల్ ఫోన్ నెంబర్ ను బ్లాక్ చేసి మీ సేవలో అప్లై చేసిన తదుపరి పోలీసులు ఐటీ కోర్ టీమ్ సహాయంతో సెల్‌ఫోన్ ను కనుక్కొని భాదితునికి ఎస్పీకార్యాలయంలో బాధితుడికి అప్పగి ంచినట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ ఎస్సై సునీత, కానిస్టేబుల్ జకాస్, భాస్కర్ యాదవ్ ఐటీ కోర్స్ టీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్రంలోనే అభివృద్ధి

- జిల్లా ఇన్‌చార్జి తక్కలపల్లి రవీందర్
- తెలంగాణ సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల్లోనూ అమలుపర్చాలి : ఎమ్మెల్యే



**ఉండవల్లి :** ప్రత్యేక రాష్ట్రంలోనే అభివృద్ధి చెందామని ఎమ్మెల్సీ తక్క లపల్లి రవీందర్ అన్నారు. మంగళవారం అలంపూర్ చౌరస్తాలోని వ్యవ సాయ మార్కెట్ యార్డులో. బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశానికి ఎమ్మెల్యే అబ్రహం ఆధ్వర్యంలో అల్లంపూర్ నియోజకవర్గం సాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇ న్‌చార్జి ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. రాష్ట్రసంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు, స్థానికులు కోరుతున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపడ్తున్న సంక్షేమ పథకాలు బీజేపీ ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లోనూ కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మహారాష్ట్ర, కర్నాటక ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో జీవోను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు , ఎంపీటీసీలు చైర్మన్లు , వైస్ చైర్మన్లు, కార్యకర్తలు, అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బస్‌పాస్ సౌకర్యం : డీఎం



**మల్దకల్ :** మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవర ణలో దివ్యాంగులకు బస్సు పాస్ కౌంటర్ ఏర్పాటు చేయగా సర్పంచ్ యా కోబు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీపో మేనేజర్ హెచ్. శ్రీనివాస్ పాల్గొని వందశాతం అంద, చెవిటి ఉన్నవారికి బస్‌పాస్‌లు అందజేశారు.40శాతం వికలత్వం ఉన్నవారికి ఇవ్వనున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఆర్టీసీ కంట్రోలర్లు సురేష్ పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ ఫుడ్ అందజేత

**ధరూర్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య క్షయవ్యాధితో బాధపడుతున్న ఇద్దరు పేషెంట్లను దత్తత తీసుకొని చికిత్స పూర్తయ్యే వరకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేశారు.. నిరుపేదలు ఎవరైనా ఆర్థిక ఇబ్బందులలో ఉన్న క్షయవ్యాధి పేషెంట్లకు తనవంతు సహాయం చేయడానికి ముందు ంటానని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా నిరుపేదలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సహాయం చేసేందుకు కృషి చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేఘన. సాధిక్. సుపర్వైజర్లు విజయ్ చందర్, ఆర్.కిరణ్ కుమార్, శ్రీనివా సులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కలశాల ఏర్పాటు చేయాలి



**మరికల్ :** మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మరికల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్‌లో ఒక బాలుర ఉన్నత పాఠశాల, ఒక బాలికల ఉన్నత పాఠశాల, పలు ప్రైవేట్ పాఠశాల ఉన్నప్పటికీ కళాశాల లేకపోవడం దుర్మార్గమన్నారు. మరికల్‌లో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు హెల్త్ చెకప్



**ఊట్కూర్ :** మండలంలోని అవుసలోనిపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించినట్లు కార్మిక శాఖ జిల్లా అధికారి రాజ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉచితంగా వైద్య శిబిరం చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, భవన నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొన్నారు.

## రేపు నర్వలో ప్రత్యేక ప్రజావాణి

**నర్వ :** స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక ప్రజా వాణి నిర్వహిస్తున్నట్లు తాహసీల్దార్ దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి సమస్యలను పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని కోరారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



గట్టులో..



ఊట్కూర్‌లో..

**ధరూర్ :** మండల కేంద్రంలోని వైస్సార్ చౌక్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ధరూర్ మండలంలోనిమన్నాపురం గ్రామ పంచాయ తీలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకు ంట్ల తారక రామారావు పిలుపు మేరకు.. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచన మేరకు.. ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మన్నాపురంసర్పంచ్ మహబూబ్ తో కలిసి బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు.గద్వాల్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలోని 37వ వార్డులలో కౌన్సిలర్ శ్వేతా రంజిత్ కుమార్ ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ ఆవీర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కేటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు టీ. రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్ర మం ఘనంగా నిర్వహి ంచారు.కార్యకర్తలు పటాకులు కాల్చి, స్వీట్లు పంచు కొని సంబరాలు చేసుకున్నారు.ఆయా కార్యక్ర మాల్లో ఎంపీపీ నగ్మానిస బేగం, జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ దవులన్న, మార్కెట్ డైరెక్టర్ కరెప్ప, మన్నాపురంసర్పంచ్ మహిబూబ్, మహిళా అధ్యక్షు రాలు సుజాతమ్మ, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు,జాకీర్, శ్రీనివాస్ రెడ్డి, రాజారెడ్డి, వెంకటేష్ నాయుడు, యూత్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ స్మార్ట్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అబ్ర హం, తిమ్మప్ప, శ్రీని వాసులు, రామ న్న, మాజీ కో ఆప్షన్ మెంబర్ దర్శల్లి, బీఆర్ఎస్ నాయకులు నజీర్ , ఖాసీం, రాము, సు ల్తాన్, ఖాజా , మాలిక్, జాఫర్, వెంకటేష్, జెడ్పీటీసీ రాజశేఖర్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**గట్టు :** మండల కేంద్రంతో పాటు మాచర్ల ,బలిగేయరా ,చాగదోన ,ఇందువాసి ,గొర్లఖాన్దొడ్డి ,మల్లంపల్లి తదితర గ్రామాలలో జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడు బస్టాండ్ ఆవర ణలో జెండాను ఆవిష్కరించారు. గ్రామా లలోని సర్పంచులు, టీఆర్ఎస్ నాయకులు జెండాను ఆవిష్క రించారు. కార్యక్రమంలో ఎంపీపీవిజయ్ కుమార్,సర్పంచ్‌ల సంఘం అ ధ్యక్షుడు హనుమంత నాయుడు, మల్లంపల్లి సర్పం చ్ మల్లమ్మ, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఊట్కూర్:** బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఆ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మక్తల్‌లో జరిగే సభకు మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.

**మరికల్ :** మండలకేంద్రంతో పాటు రాకొండ , పెద్ద చింతకుంట, వెంకటాపూర్, ఎల్లిగండ్ల పసుపుల గ్రామాలలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జండాను ఆవిష్కరించి మిఠాయి పంచుకున్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు టీఆర్ ఎస్ రాకొండ గ్రామ ఉపసర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, మరికల్ పట్టణ అధ్యక్షుడు సురటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాకుండా గాదం మల్లేష్ నరహరి, ఆంజనేయులు,అశోక్ కుమార్,జిల్లా మార్కెట్ డైరెక్టర్ పెద్ద చింతకుంట మల్లేష్ , మరికల్ సర్పంచ్ గోవర్ధన్ ,మండల ప్రధాన కార్యదర్శి భూప నర్సి ములు, రాజమూరు కొండారెడ్డి, రామస్వామి, ఎంపీటీసీ సుజాత శ్రీనివాసులు, సీమ గోపాల్, వైస్ ఎంపీపీలు రవికుమార్, కోఆప్షన్ నెంబర్లు మతిన్, ఉప సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, పల్లెల్లో జెండావిష్కరణలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.అనంతరం నారాయణపేటలో జరిగే ప్రతినిధులసభకు బయలుదేరారు.

**నర్వ :** మండలకేంద్రంతో పాటు మండ లంలోని ఆయా గ్రామాల్లో గులాబీ జెండా రెపరె పలాడింది. ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయ కులు,కార్యకర్తలు, గులాబీ జెండాను ఆవిష్క రించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే బంగారు తెలంగాణ రూపుదిద్దుకోటుందని,భవిష్యత్లో మరింత అభివృద్ధి టీఆర్ఎస్ తోనేసాధ్యమని నాయకులు ఆయా గ్రామాల్లోని టీఆర్ఎస్ నాయకులు అన్నారు. అనం తరం నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి నర్వ మండలంలోని పలు గ్రామాల నుంచి మక్తల్‌కు బైక్ ర్యాలీతో తరలివెళ్లారు.



ధరూర్‌లో..



మరికల్‌లో..



నర్వలో..

# యువతకు ఆదర్శం చంద్రశేఖర్ ఆజాద్

- సీపీఐ (ఎంఎల్ )ప్రజా పంథ రాష్ట్ర నాయకులు ఎస్. కృష్ణ

**ఊట్కూర్ :** చంద్రశేఖర్ ఆజాద్ జాతీయ గొప్ప విప్లవకారుడని, యువతకు ఆదర్శం అని సీపీఐ (ఎంఎల్ )ప్రజా పంథ రాష్ట్ర నాయకులు ఎస్. కృష్ణ అన్నారు మంగళవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో పీ వై ఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ విగ్రహ ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల వయసులో 1921లో సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న చంద్రశేఖర్‌ను బ్రిటిష్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా జడ్జీ ముందు మీ పేరు ఏమిటి అని అడిగితే అజాద్ అన్నాడు. నీ ఇల్లు ఎక్కడ అంటే జైలు అన్నారని, ఆ మాటలకు జడ్జీ కొరడా దెబ్బలు కొట్టి శిక్ష విధించి విపరీతంగా చిత్రవధ చేశారని పేర్కొన్నారు. అయినా చంద్రశేఖర్ ఆజాద్ చలించలేదన్నార.ఆజాద్ ఫిబ్రవరి 21న 1931న అలహాబాద్ లో ఆల్ఫ్రెడ్ పార్కులో బ్రిటిష్ సైన్యంతో పోరాడి ప్రాణ త్యాగం చేస్తూ, అమరు డైనట్లు తెలిపారు. ఆజాద్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. విగ్రహ ఆవిష్కరణ మే 14న జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీమ్, జిల్లా నాయకులు కాలేశ్వర్, జీ వెంకట్ రెడ్డి, పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు రవి,



పీడీఎస్‌యూ నాయకులు అనిల్, రాజు, కే మల్లేష్ , నరసింహ, సర్పంచ్ గవినోళ్ల సావిత్రమ్మ, ఎంపీటీసీ హనుమమ్మ , వార్డు సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, తిరుపతి, గ్రామస్తులు లక్ష్మీకాంతరెడ్డి , పిరికి ఆశప్ప , గోవిందు, మాదారం నరసింహులు, వెంకటయ్య చంద్రప్ప , దరిమిది చంద్రప్ప , దొరోల్ల చంద్రప్ప , దొబ్బలి చెన్నప్ప , వీరస్వామి, మేస్త్రి వెంకటేష్, పరుశురాం, పిరికి రాము, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

**ఊట్కూర్ :** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య . ఆశా కార్యకర్తల ఆధ్వర్యం లో మండల కేంద్రమైన ఊట్కూర్ లో ర్యాలీ నిర్వహి ంచారు ఈ ర్యాలీని స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో వైద్యాధికారి డాక్టర్ హబీబ్ ,ఆరోగ్య విస్తరణాధికారి విజయ్ కు మార్ ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీమతి మణి మాల నర్సిములు, ఫార్మసిస్టు శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ నా గమ్మ , రాజశ్రీ, ఆయుష్, ఫార్మసిస్ట్ దివ్య మల్లేష్ ,మల్లేశ్వరి ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





మరికల్‌లో..

**మరికల్ :** మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.పల్లె దావకాన నుంచి తెలం గాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనం తరం వివిధ శాఖలకు సంబంధించిన అధికా రులు, ఆశావర్కర్లు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. మండలం కేంద్రంతో పాటు తీలేర్ , అప్పంపల్లి, పల్లె గడ్డ ,రాకుండా, ఇబ్రహీంపట్నం, పెద్ద చింతకుంట, వెంకటాపూర్ , ఎల్లిగండ్ల, మద్వార్,పసుపుల, పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి మరికల్‌లో డాక్టర్ రామ్‌రెడ్డి, తాహసీల్దార్ రామ కోటి,అరవింద్, బాలాజీ ,వెంకటేష్, స్వరూప , అ రుణ , భాగ్యమ్మ ,అనురాధ, వివిధ గ్రామాల్లో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు , పంచాయతీ సెక్రె టరీలు ,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ ఎంలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఉండవెల్లి :** వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మానవపాడు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రాజి బా,వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియాపై అవ గాహన కల్పించారు. మురికికుంటలు, డ్రైనేజీలలో ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ, చంద్రన్న , వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





ఊట్కూర్‌లో..



ఉండవెల్లిలో..

## హమాలీల జనరల్ బాడీ సమావేశం



**మల్దకల్ :** హమాలీల జనరల్ బాడీ సమావేశం మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి పాల్గొని మాట్లాడారు. 29న హైదరాబాద్ కమిషనర్ కార్యాల యం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను విడుదలచేశారు. ఈ సమావేశంలో హమాలీ యూనియన్ ప్రధాన కార్యదర్శి గంగన్న, కోశాధికారి తిమ్మప్ప, సభ్యులు మల్ద కల్, ఆంజనేయులు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ



**ఊట్కూర్ :** మండలంలోని బిజ్వార్‌లో నూతనంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ సావిత్రమ్మ, ఎంపీటీసీ హనుమమ్మ మంగళవారం భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దేవమ్మ , వార్డు సభ్యులు గోవర్ధన్ రెడ్డి, రామాంజనేయులు, నాగేంద్రమ్మ, మల్లేష్, లక్ష్మి , నర్సింహులు , గ్రామస్తులు ఎం.కృష్ణ , సలీం, సిద్ధూ , వెంకట్ రెడ్డి , కాళేశ్వ ర్ ,మాదారం నర్సిములు, పిరికి ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రుణాలు చెల్లించాలి : సీఈవో



**నర్వ :** నర్వ సహకార సంఘంలో దీర్ఘకాలిక రుణాలను పొందిన రైతులు సకాలంలో చెల్లించాలని సీఈవో ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. సంఘం నుంచి పొందిన రుణాలను చెల్లించుటలో రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకా రాలను అందించ నున్నట్లు చైర్మన్ లక్ష్మీకా ంత్ రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం జంగంరెడ్డి పల్లి గ్రామ రైతు బి స్నేహ రెడ్డి తీసుకున్న అప్పును ఆమె తండ్రి అనంత రెడ్డి రూ. 1,90,000/- చెల్లించి నట్లు తెలిపారు. రైతులు ముందుకొచ్చి రుణాలను చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఘనంగా స్కూల్ డే..



**ఊట్కూర్ :** మండలంలోని ఎర్గట్ పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో స్కూల్ డే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీత మాట్లాడుతూ పిల్లల అభివృద్ధి , కార్డ్స్ పరిశీలించి పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. కేంద్రంలో గర్భిణులతో కలిసి ఆమె భోజనం చేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతిని ధులు, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల గౌరవ వేతనం చెల్లించాలి



**మరికల్ :** రాష్ట్ర రేషన్ డీలర్ల పిలుపుమేరకు.. మరికల్ మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం రేషన్ డీలర్ల గౌరవ వేతనం చెల్లించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు ముకుందారెడ్డి, ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌లు మాట్లాడుతూ రే షన్ డీలర్లకు గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీకి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు రాజేశ్వర్ రెడ్డి, రవికుమార్, తిరుపతి రెడ్డి, శేఖర్‌రెడ్డి, రాయుడు, రామచంద్రయ్య , జనా ర్ధన్, రామ్‌రెడ్డి, సత్తిరెడ్డి, స్వామి, మేశ్వర్ రెడ్డి, వెంకట్ రాములు, నర్సి ములు, జయమ్మ లక్ష్మి, నాగరాజ్ , నారాయణ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో..

## గొంగళ్ల రంజిత్‌కుమార్

**ధరూర్ :** ధరూర్ మండలం ధరూర్ మండల కేంద్రంలో ఎస్తేరమ్మ, కే.శే. దయ్యం తిమ్మన్న కనిష్ట పుత్రుడు (నరసింహులు సాక్షి విలేఖరి సోదరుడు) డీ.నవీన్ కుమార్ వివాహ వేడుకల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్య దర్శి లవన్నమల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్ నాయకులు రంగస్వామి, నరేష్, వీరేష్, మీసాల కృష్ణన్న,సర్వేశ్,అంజి, దొడ్డన్న, భూపతి నాయుడు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.